ప్రజాశక్తి

బుధవారం 23 ఆగష్టు 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

'ప్రకాశం'ను

వెనుకబడిన జిల్లాగా గుర్తించాల్సిందే..

- రూ.10 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి
- ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాల్సిందేనని పలు పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా అభివృద్ధికి రూ.10 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. స్థానిక సుందరయ్య భవన్‌లో ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించాలని, రూ.10 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని, జిల్లాలో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం మంగళవారం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ పాలకవర్గాల ▶ 3లో

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు

గుంటూరు ఛానల్‌ను

పర్చూరు వరకు పొడిగించాలి

ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు డిమాండ్ 5లో ▲

మంజుల (ఫైల్)

కన్నతండ్రే కడతేర్చాడు..

కనిగిరిలో బాలిక దారుణహత్య మెయిన్‌లో ▲

విజయసాయి రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే రాంబాబు

గిద్దలూరు : వైసిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రీజనల్ కో ఆర్డినేటర్ విజయసాయి రెడ్డిని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు విజయసాయిరెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సంద ర్భంగా గిద్దలూరు నియోజకవర్గం లోని రాజకీయ పరిస్థితుల గురించి ఎమ్మెల్యే అన్నా విజయసాయి రెడ్డితో చర్చించారు.

విజయసాయి రెడ్డితో ఎమ్మెల్యే రాంబాబు

పాస్ పుస్తకాలు పోయినవి

ప్రకాశం జిల్లా పామూరు మండలం దూబకుంట్ల చెందిన దేవులపల్లి విద్యాసాగర్,తండ్రి పెదమల్లయ్య, ఖాతా నెంబర్ 1222, సర్వే నెంబర్ 288/ 1Aలో 0.4 విస్తీర్ణం, 288 /1Bలో 0.3 సెంట్లు, 288/1Cలో 0.3 సెంట్లు గల పాస్ పుస్తకాలు దూ బకుంట్ల నుండి పామూరుకి ఆటోలో వస్తుండగా కింద జారి పడిపోయినవి. ఎవరికైనా దొరికిన చో ఈ కింది అడ్రస్ కి తెలియజేయగలరు.

దేవులపల్లి విద్యాసాగర్,
తండ్రి : పెద మల్లయ్య,
దూబకుంట్ల గ్రామం,
పామూరు మండలం, ప్రకాశంజిల్లా
ఫోన్ నెంబర్ : 9908211316.

పాస్ పుస్తకాలు పోయినవి

ప్రకాశం జిల్లా పామూరు మండలం దూబకుంట్ల చెందిన వేములపల్లి ఫణిభూషణ్, తండ్రి సత్యనారాయణ, ఖాతా నెంబర్ 1219, సర్వే నెంబర్ 288/ 1A లో 0.4 విస్తీర్ణం, 288 /1Bలో 0.3 సెంట్లు, 288/1Cలో 0.3సెంట్లు గల పాస్పుస్తకాలు దూబకుంట్ల నుండి పామూరుకి ఆటోలో వస్తుండగా జారి పడిపోయినవి. ఎవరికైనా దొరికినచో ఈ కింది అడ్రస్కి తెలియజేయగలరు.

వేములపల్లి ఫణిభూషణ్
తండ్రి : సత్యనారాయణ
దూబకుంట్ల గ్రామం,
పామూరు మండలం, ప్రకాశంజిల్లా
ఫోన్ నెంబర్ : 9908211316.

పాస్ పుస్తకాలు పోయినవి

ప్రకాశం జిల్లా పామూరు మండలం దూబకుంట్ల చెందిన పోతురాజు మాధవరావు, తండ్రి జాలయ్య, ఖాతా నెంబర్ 1218, సర్వే నెంబర్ 288/ 1Aలో0.4 విస్తీర్ణం, 288/1B లో0.6 సెంట్లు, 288/1Cలో 0.5 సెంట్లు గల పాస్ పుస్తకాలు దూ బకుంట్ల నుండి పామూరుకి ఆటోలో వస్తుండగా జారి పడిపోయినవి. ఎవరికైనా దొరికినచో ఈ కింది అడ్రస్కి తెలియజేయగలరు.

పోతురాజు మాధవరావు
తండ్రి :జాలయ్య
దూబకుంట్ల గ్రామం,
పామూరు మండలం, ప్రకాశంజిల్లా
ఫోన్ నెంబర్ : 9908211316.

సర్టిఫికేట్లు పోయినవి

మార్కాపురం మండలం దరిమడుగు గ్రామంలో ఒక ఇంటి నుండి మరో ఇంట్లో చేరే క్రమంలో జవ్వాజి వెంకటరెడ్డికి సంబంధించిన రిలయన్స్ కంపెనీకి చెందిన షేర్స్ సర్టిఫికేట్లు 2022వ సంవత్సరం నవంబర్ నెల 15వ తేదీన పోయినవి. వెతికిన కనిపించలేదు. ఎవ్వరికైన దొరికిన యెడల తమకు అందజేయగలరు.

RELIANCE INDUSTRIES LTD FOLIO No.088081161, Cert No.59253384, Dist No.1930934154- 1930934173, No of shares 20.

జవ్వాజి వెంకటరెడ్డి,
దరిమడుగు గ్రామం,
మార్కాపురం మండలం,
ప్రకాశం జిల్లా.
సెల్ నెం.8639737003

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓఎస్ నెం.13/2022

సిండికేట్ బ్యాంకు గిద్దలూరు బ్రాంచి ప్రస్తుతం కెనరా బ్యాంకు గిద్దలూరు బ్రాంచి రి॥బై ఇట్స్ బ్రాంచి మేనేజర్ గిద్దలూరు ..... వాది
వర్సెస్
షేక్.ఖాజా మరియు ఒకరు ......ప్రతివాదులు

2వ ప్రతివాది అడ్రస్:
పాలుగుళ్ళ కిరణ్కుమార్రెడ్డి తండ్రి ఈశ్వరరెడ్డి గ్రేడ్-1 టీచర్, డోర్.నెం.9-22-9, కొత్తపల్లి గ్రామం, తిమ్మాపురం పోస్టు, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావానందు నీకు ఏమైన ఆక్షేపణలుయున్న యెడల తేది:30-08-2023న ఉదయం 10:30ని॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది:30-08-2023
స్థలం : గిద్దలూరు **పిదతల రాజశేఖరరెడ్డి**
తేది:22-08-2023 **వాది తరుపు అడ్వకేట్, గిద్దలూరు**
సెల్ నెం.9948897433

పేపర్ ప్రకటన
మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.ఎ.468/2022 ఇన్
ఇపి 25/2016 ఇన్
ఓఎస్ 185/2010

చలువాది లక్ష్మీరంగా ప్రసాద్ చనిపోయారు అతని వారసులు చలువాది నారాయణస్వామి మరియు ఇద్దరు ... డిహెచ్ఆర్
ప్రతిపాదించిన డిహెచ్ఆర్ఎస్ 2 నుండి 4వ పిటిషనర్లు
వర్సెస్
గుటురీ సత్యరంగయ్య ..... జెడిఆర్

ప్రతివాది చిరునామా:
జెడిఆర్. గుటురీ సత్య రంగయ్య తండ్రి సుబ్బారంగయ్య, వయస్సు సుమారు 49సం॥లు, వ్యాపారం, హిందూ, ఇంటి నెం.9-32-౬11, గాంధీ బజార్ , కంభం టౌన్ & మండలం ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్లో వాది పిటిషన్ పరిహారం రాగోరి మీపై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్లో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 24వ తేదీ ఆగస్టు నెల 2023 సం.లో ఉన్నది. మీరు ఈ వాయిదా రోజు ఉదయం 10:30గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు పిటిషన్ను విమర్శించి తీర్మా నించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //
గిద్దలూరు **శ్రీ షేక్.యాసిన్బాషా**
తేది:22.08.2023 **డిహెచ్ఆర్ఎస్/పిటిషనర్లు తరుపు అడ్వకేట్ గిద్దలూరు, ప్రకాశం జిల్లా.**
సెల్ నెం.9346513649

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓఎస్ నెం.60/2023

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు బేస్తవారిపేట బ్రాంచి రి॥బై ఇట్స్ బ్రాంచి మేనేజర్ బేస్తవారిపేట బ్రాంచి .... వాది
వర్సెస్
మంచికంటి వెంకటసుబ్బరాయుడు @ మంచికంటి వెంకటరంగసుబ్బరాయుడు మరియు ఒకరు ......ప్రతివాదులు

1వ ప్రతివాది అడ్రస్:
మంచికంటి వెంకటసుబ్బరాయుడు @ మంచికంటి వెంకటరంగసుబ్బరాయుడు, తండ్రి శ్రీనివాసులు @ శ్రీనివాసరావు, నక్కావారివీధి, బేస్తవారిపేట గ్రామం& మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావానందు నీకు ఏమైన ఆక్షేపణలుయున్న యెడల తేది:25-08-2023న ఉదయం 10:30ని॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది:25.08.2023
స్థలం : గిద్దలూరు **పిదతల రాజశేఖరరెడ్డి**
తేది:22-08-2023 **వాది తరుపు అడ్వకేట్, గిద్దలూరు**
సెల్ నెం.9948897433

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం.410/2022
ఇన్
ఓఎస్ నెం.240/2022

కదం అనిత @ అనితకుమారి ..... పిటిషనర్/ వాది
వర్సెస్
అయ్యపురాజు రాజేంద్రకుమార్ ..రెస్పాండెంటు/ప్రతివాది

రెస్పాండెంటు/ ప్రతివాది అడ్రస్:
అయ్యపురాజు రాజేంద్రకుమార్ తండ్రి చలపతి, వ్యాపారము రాములవారిగుడి ప్రక్కన కమ్మ బజారు కొమరోలు గ్రామం& పోస్టు& మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి నోటీసులు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావానందు నీకు ఏమైన ఆక్షేపణలుయున్న యెడల తేది:23-08-2023న ఉదయం 10:30ని॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది:23.08.2023
స్థలం : గిద్దలూరు **పిదతల రాజశేఖరరెడ్డి**
తేది:22-08-2023 **పిటిషనర్/వాది తరుపు అడ్వకేట్, గిద్దలూరు**
సెల్ నెం.9948897433

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓఎస్ నెం.267/2022

కదం శిద్దయ్య ...... వాది
వర్సెస్
అయ్యపురాజు రాజేంద్రకుమార్ ..... ప్రతివాదులు

ప్రతివాది అడ్రస్:
అయ్యపురాజు రాజేంద్రకుమార్ తండ్రి చలపతి, వ్యాపారము, రాములవారిగుడి ప్రక్కన కమ్మ బజారు కొమరోలు గ్రామం& పోస్టు& మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావానందు నీకు ఏమైన ఆక్షేపణలుయున్న యెడల తేది:23-08-2023న ఉదయం 10:30ని॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది:23.08.2023
స్థలం : గిద్దలూరు **పిదతల రాజశేఖరరెడ్డి**
తేది:22-08-2023 **వాది తరుపు అడ్వకేట్, గిద్దలూరు**
సెల్ నెం.9948897433

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓఎస్ నెం.10/2022

సిండికేట్ బ్యాంకు గిద్దలూరు బ్రాంచి ప్రస్తుతం కెనరా బ్యాంకు గిద్దలూరు బ్రాంచి రి॥బై ఇట్స్ బ్రాంచి మేనేజర్ గిద్దలూరు ... వాది
వర్సెస్
మద్రిపాండు రంగనాయకులు ...ప్రతివాదులు

1వ ప్రతివాది అడ్రస్:
మద్రిపాండు రంగనాయకులు తండ్రి లేట్ రంగయ్య ప్రొప్రయిటర్ : రంగనాయకులు ఐస్క్రీమ్స్ కూల్డ్రింక్స్ & విజిటబుల్స్ డోర్.నెం.7-16-637, డిఆర్ఆర్ ప్లాజా దగ్గర, పాండురంగారెడ్డినగర్, గిద్దలూరు టౌన్ & మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావానందు నీకు ఏమైన ఆక్షేపణలుయున్న యెడల తేది:25-08-2023 న ఉదయం 10:30ని॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేని చో నీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది:25-08-2023
స్థలం : గిద్దలూరు **పిదతల రాజశేఖరరెడ్డి**
తేది:22-08-2023 **వాది తరుపు అడ్వకేట్, గిద్దలూరు**
సెల్ నెం.9948897433

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓఎస్ నెం.237/2021

సిండికేటు బ్యాంకు గిద్దలూరు బ్రాంచి ప్రస్తుతం కెనరా బ్యాంకు గిద్దలూరు బ్రాంచి ... వాది
వర్సెస్
దాసరి @ నాసరి శ్రీనివాసులు మరియు ఒకరు ....ప్రతివాదులు

2వ ప్రతివాది అడ్రస్:
షేక్.రహిమాన్ తండ్రి నన్నెమియా @ నన్నెసాహెబ్ డోర్.నెం.8-86, డ్రైవర్, ఎపిఎస్ఆర్టిసి బురుజుపల్లె గ్రామం, ముండ్లపాడు పోస్టు గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావానందు నీకు ఏమైన ఆక్షేపణలుయున్న యెడల తేది:25-08-2023 న ఉదయం 10:30ని॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది:25.08.2023
స్థలం : గిద్దలూరు **పిదతల రాజశేఖరరెడ్డి**
తేది:22-08-2023 **వాది తరుపు అడ్వకేట్, గిద్దలూరు**
సెల్ నెం.9948897433

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓఎస్ నెం.676/2022

స్టేట్బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచి గిద్దలూరు శాఖ రి॥బై ఇట్స్ బ్రాంచి చీఫ్ మేనేజర్ గిద్దలూరు .. వాది
వర్సెస్
షేక్.మహమ్మద్ ముస్తఫా .....ప్రతివాది

ప్రతివాది అడ్రస్:
షేక్ మహమ్మద్ ముస్తఫా తండ్రి మహబూబ్బాషా, వ్యాపారం,డోర్.నెం.8-20-104, గణేష్నగర్, జూమ్ కలర్ ల్యాబ్, గిద్దలూరు టౌన్ & మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావానందు నీకు ఏమైన ఆక్షేపణలుయున్న యెడల తేది:25-08-2023న ఉదయం 10:30ని॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది:25.08.2023
స్థలం : గిద్దలూరు **పిదతల రాజశేఖరరెడ్డి**
తేది:22-08-2023 **వాది తరుపు అడ్వకేట్, గిద్దలూరు**
సెల్ నెం.9948897433

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓఎస్ నెం.61/2022

స్టేట్బ్యాంక్ ఆఫ్ ఇండియా బజారు బ్రాంచి గిద్దలూరు శాఖ రి॥బై ఇట్స్ బ్రాంచి మేనేజర్ గిద్దలూరు .. వాది
వర్సెస్
యాతం శివక్రిష్ణారెడ్డి ....ప్రతివాది

ప్రతివాది అడ్రస్:
యాతం శివక్రిష్ణారెడ్డి, తండ్రి ఈశ్వరరెడ్డి, జమ్ములపల్లె గ్రామం, ఉయ్యాలవాడ పోస్టు, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావానందు నీకు ఏమైన ఆక్షేపణలుయున్న యెడల తేది:30-08-2023న ఉదయం 10:30ని॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది:30.08.2023
స్థలం : గిద్దలూరు **పిదతల రాజశేఖరరెడ్డి**
తేది:22-08-2023 **వాది తరుపు అడ్వకేట్, గిద్దలూరు**
సెల్ నెం.9948897433

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓఎస్ నెం.240/2022

కదం అనిత @ అనితకుమారి .... వాది
వర్సెస్
అయ్యపురాజు రాజేంద్రకుమార్ ...... ప్రతివాది

ప్రతివాది అడ్రస్:
అయ్యపురాజు రాజేంద్రకుమార్ తండ్రి చలపతి, వ్యాపారము, రాములవారిగుడి ప్రక్కన కమ్మ బజారు కొమరోలు గ్రామం& పోస్టు& మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావానందు నీకు ఏమైన ఆక్షేపణలుయున్న యెడల తేది:23-08-2023న ఉదయం 10:30ని॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది:23.08.2023
స్థలం : గిద్దలూరు **పిదతల రాజశేఖరరెడ్డి**
తేది:22-08-2023 **వాది తరుపు అడ్వకేట్, గిద్దలూరు**
సెల్ నెం.9948897433

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.ఎస్.నెం.152/2023

బిట్వీన్:
షేక్.శైలజ .. వాది
మరియు
షేక్.బాలమీరావలి ....ప్రతివాది

టు,
షేక్.బాలమీరావలి తండ్రి షేక్ శ్రీను(లేటు), నివాసం: డోర్ నెం.1-97, గుంటుపల్లి గ్రామం, బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబరు దావాని వాది అయిన షేక్.శైలజ, ప్రతివాదితో జరిగిన వివాహమును రద్దుపరచమని కోరుచూ దాఖలు చేసిన దావాలో ప్రతివాది అయిన మీకు సమన్లు పంపించినను మీకు ముట్టనందున శ్రీకోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయమని ఆర్డరు ది:11-09-2023కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజున ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ తరపు వకీలు గారి ద్వారా గాని హాజరైై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:11.09.2023
డా.సయ్యద్ బాబు షేక్. ఎల్ఎల్ఎం, పిహెచ్.డి., ఎ. తిరుమల ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్, హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఆంధ్ర బ్యాంకు ప్రక్కన, నగరంపాలెం, గుంటూరు,
సెల్.9985179494

మంచినీటి పైప్‌లైన్ వేయించండి సారూ!

ఎమ్మెల్యేకు విశ్వనాథపురం 1,2 లైన్ ప్రజల విన్నపం - వారంలోగా టెండర్లు ఖరారు చేసి పనులు ప్రారంభిస్తాం: ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-పొదిలి

గత 10 సంవత్సరాలుగా మా వీధుల్లో సాగర్ మంచినీటి పైపులైన్ లేక ఇబ్బందులు పడుతున్నామని పట్టణంలోని విశ్వనాథపురం 1,2 లైన్ ప్రజలు మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా పొదిలి విశ్వనాథపురం ఒకటి రెండో లైన్లలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక విశ్వనాథపురం సెంటర్‌లో ఆయనకు ఘన స్వాగతం పలికారు. వైఎస్ఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ ప్రాంత మహిళలు ఆయనకు కుంకుమ పెట్టి స్వాగతం పలికారు. తాము సాగర్ మంచినీటి కుళాయిలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. సుమారు పది సంవత్సరాలుగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సాగర్ మంచినీరు దొరక్క ఇక్కడ ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. ఎన్నోసార్లు విన్నవించినా సాగర్ పైప్ లైన్ వేయడంలో ఎటువంటి పురోగతి లేదని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాగర్ పైప్‌లైన్ ఏర్పాటుకు టెండర్లు

గడప గడపకూ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి తదితరులు

పిలిచామని వారం పది రోజుల్లో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని, మురుగు కాలువల్లో సరిగా నీరు పోవడం లేదని కొందరు మహిళలు ఎమ్మెల్యేకు వివరించారు. రాములమ్మ అనే మహిళ తమకు సాగర్ నీళ్లు ఇస్తే ఓటేస్తామని చెప్పగా ఓటు విషయం తర్వాతని, సాగర్ నీళ్లు మాత్రం ఇస్తానని ఎమ్మెల్యే ఆమెకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్మల కాన్వెంట్ రోడ్డు వద్ద వైసిపి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, కొనకనమిట్ల ఎంపీపీ, జడ్పీటీసీలు మోరబోయిన మురళీకృష్ణ, అక్కిదాసరి ఏడుకొండలు, మాజీ ఎంపీపీ ఉడుముల రామ నారాయణరెడ్డి, వైసిపి నాయకులు గొలమారి చెన్నారెడ్డి, ఎస్‌కె నూర్జహాన్ బేగం, జి వినోద్, మందలపు శ్రీనివాస్‌రెడ్డి, పులగొండ్ల శ్రీనివాసులు, మల్లాపురం చిన్న నరసింహులు, ఫిరోజ్, దోర్నాల చిన్న నారాయణరెడ్డి, ముల్లా జాకీర్, ఎస్‌కె మస్తాన్‌వలి, మహబూబ్ బాషా, నగర పంచాయతీ కమిషనర్ డానియల్ జోసెఫ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మారుతీరావు, పొదిలి, కొనకనమిట్ల మండలాలకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

98 డిఎస్‌సి ఉద్యోగం ఇప్పించరూ..

బాధితుడు ఏడుకొండలు వేడుకోలు

1998 డీఎస్సీలో అర్హులైన అభ్యర్థులకు ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చినప్పటికీ తమకు ఇంకా పోస్టింగ్ ఇవ్వలేదని 1998 బ్యాచ్ బాధితుడు ఏడుకొండలు మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డికి మొరపెట్టుకున్నారు. మంగళవారం పొదిలి పట్టణంలో గడప గడపకూ ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా బాధితుడు ఏడుకొండలు తనకు ఉద్యోగం కేటాయించాలని అర్జీని ఎమ్మెల్యేకు అందజేశారు.

‘ప్రకాశం’ను వెనుకబడిన జిల్లాగా గుర్తించాల్సిందే..

(మొదటిపేజీ తరువాయి)

నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల అలసత్వం కారణంగా ప్రకాశం జిల్లా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. జిల్లా ఏర్పడి 53 సంవత్సరాలు అయినా అభివృద్ధిలో ఎక్కడి వేసిన గొంగళి అక్కడ చందంగా ఉందన్నారు. ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చేందుకు అవకాశం ఉన్నా ప్రజాప్రతినిధులు ఆ దిశగా చొరవ చూపటం లేదన్నారు. తద్వారా జిల్లా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. జిల్లాలోని ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజలకు సాగు, తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలని కోరారు. పాలకవర్గాలు అనుసరిస్తున్న విధానాలు, జిల్లా వెనుకబాటుతనంపై ప్రజలలో చైతన్యం కలిగించి మేధావులు, కలిసొచ్చే అన్ని పార్టీలతో భవిష్యత్తులో ఐక్య పోరాటాలు చేపడతామన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా విద్య, వైద్య రంగాలలో వెనుకబడిందన్నారు. రాష్ట్రంలో యూనివర్సిటీ లేని జిల్లాగా ప్రకాశం ఉందన్నారు. ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి ఎలాంటి మౌలిక వసతులు, నిధులు కేటాయించకపోవటం దారుణమన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్‌కు నిధులు కేటాయించకపోవటంతో ఎప్పుడు పూర్తవుతుందో తెలియని స్థితిలో ఉందన్నారు. 2023 అక్టోబర్ నాటికి ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తామని ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో సాధ్యమయ్యే సూచనలు కనిపించటం లేదన్నారు. పాలకవర్గాలు జిల్లా ప్రజలకు చేసిన అన్యాయాన్ని ప్రజలకు వివరించి.. వారిని పోరాటాలకు సిద్ధం చేయాలన్నారు. సిపిఐ(ఎంఎల్) జిల్లా నాయకులు ఎంఎస్.సాయి మాట్లాడుతూ జిల్లాలో నీటి వనరులు గుర్తించటంలో పాలకవర్గాలు విఫలమయ్యాయన్నారు. గెలిచిన తరువాత హామీలను మరచిపోతున్నారని, ప్రజలు గెలిచిన ప్రజాప్రతినిధులను నిలదీయాలని అన్నారు. జిల్లాలో ప్రాజెక్టులు పూర్తిచేసి సాగు, తాగునీరు అందించాలన్నారు. సంయుక్త కిసాన్‌మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ పాలకవర్గాలు చేస్తున్న మోసాలను ప్రజలు గమనించాలన్నారు. జిల్లాలోని పోర్టులు నెల్లూరు జిల్లాకు తరలిపోయాయన్నారు. ఈ విషయంలో జిల్లాలోని ప్రజాప్రతినిధులు స్పందించలేదన్నారు. ప్రజాప్రతినిధులకు వారు గెలవటం తప్ప జిల్లా అభివృద్ధిపై ఎలాంటి శ్రద్ధ లేదని విమర్శించారు. రానున్న ఎన్నికలలో ప్రజా సమస్యలు పరిష్కరించే వారికే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఆచార్య రంగా కిసాన్ సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య మాట్లాడుతూ జిల్లా పారిశ్రామికంగా వెనుకబడి ఉందని, కనిగిరి నిమ్జ్, దొనకొండ పారిశ్రామిక కారిడార్ కాగితాలకే పరిమితమైందన్నారు. ఎపి పల్ప్, పేపర్ మిల్లు ఏర్పాటు చేస్తే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వచ్చేవని, ఈ ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదని అన్నారు. జిల్లాలో పరిశ్రమలు స్థాపించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఆచార్య రంగా కిసాన్ సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక నాయకులు టి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యాపరంగా జిల్లా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థి జెఎసి నాయకులు రాయపాటి జగదీష్ మాట్లాడారు. సమావేశంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కోడూరి హనుమంతరావు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమో క్రసీ నాయకులు కొంగర నరసింహం, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు, బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు టి.వెంకటస్వామి, హేతువాద సంఘం రాష్ట్ర నాయకులు నార్నె వెంకట సుబ్బయ్య, లోక్‌సత్తా పార్టీ నాయకులు ఎస్‌ఎమ్‌డి రఫీ, ఆమ్ ఆద్మీ జిల్లా అధ్యక్షులు వి సుదర్శన్, ఒంగోలు సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొల్లా మధు, ఒంగోలు పట్టణాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ల సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం ప్రసన్నరాజు, ఎస్‌కె రసూల్, ఐఎల్‌ఒ అధ్యక్షులు దాసరి సుందరం, రెడ్‌స్టార్ బి సుబ్బారావు ప్రసంగించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, కంకణాల ఆంజనేయులు, ఎస్‌కె మాబు, జి రమేష్, తంబి శ్రీనివాసులు, కెఎఫ్ బాబు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్


రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న రిమ్స్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్

ప్రముఖ సినీ హీరో, పద్మ భూషణ్, మెగాస్టార్ డాక్టర్ చిరంజీవి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రకాశం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు అడుసుమల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో స్థానిక ఇండియన్ రెడ్‌క్రాస్ భవనంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. తొలిసారిగా 100 మంది రక్తదానం చేయటం విశేషం. అనంతరం బొమ్మరిల్లు ఆశ్రమంలో అనాథ పిల్లలకు నిత్యావసర వస్తువులు అందచేసి వారి సమక్షంలో చిరంజీవి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సర్వజన వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ సుధాకర్ బాబు, శ్రీనివాస ఈఎన్‌టి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ నారపుశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి చేస్తున్న సేవలను వారు కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు రాంబాబు, రెడ్‌క్రాస్ ఈసి మెంబర్ మంగళగిరి నరసింహారావు, ప్రసన్న కుమార్ రాజు, ఒంగోలు నగర చిరంజీవి యువత అధ్యక్షులు వడ్డీ రాజేష్, చిరంజీవి యువత జిల్లా ఉపాధ్యక్షులు మెట్టు సుబ్బయ్య, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, తెలగంశెట్టి సబ్బరావు, పైడి యుగంధర్, రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజేషన్ సెక్రటరీ షేక్ కరీముల్లా, ఈదుపల్లి నాగరాజు, నున్న జానకిరామ్, పొక్కింగరి రాజు, గుమ్మల్ల కన్న, నవీన్, పోకల హనుమంతరావు, ఆంజనేయ ప్రసాద్, తిరుమలశెట్టి సురేష్, అవినాష్ పసుపులేటి రామకృష్ణ, పోకల సుధ, జిల్లా నలు మూలల నుంచి మెగా అభిమానులు, జన సైనికులు పాల్గొన్నారు.

బాపట్లలో రక్తదానం చేస్తున్న చిరు అభిమాని

బాపట్ల రూరల్: సినీ నటుడు, మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా మంగళవారం బాపట్లలో అభిమానులు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగా అభిమానులు బాపట్ల ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో రక్తదానం చేశారు. వైసిపి నాయకుడు కూనపరెడ్డి అవినాష్ నాయుడు ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాపట్ల శ్రీనివాస్ మహల్‌లో శుభాకాంక్షలు తెలుపుతూ కూనపరెడ్డి అవినాష్ నాయుడు కుమారుడు కూనపు రెడ్డి సాయి చేత కేక్ కటింగ్ చేయించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కూనపురెడ్డి సాయి, ఆంజనీష్, వైసిపి బాపట్ల జిల్లా జనరల్ సెక్రెటరీ పేతురు బాబు, వైసీపీ నాయకులు తన్నీరు అంకమ్మరావు, సతీష్, తిరుపతిరావు, శివ, అనిల్, ఏసుబాబు, శ్యామ్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, RAAVI NAGESWARA RAO, S/o. PEDDA ANKAMMA (Old Name), D.No. 2-10-2, Nandipadu Village, Maddipadu Mandal, Prakasam Dt.-523211, A.P., I have changed my name to RAVI NAGESWARA RAO, S/o. PEDDA ANKAMMA (New Name), Hence forth i will be knowns as RAVI NAGESWARA RAO, S/o. PEDDA ANKAMMA will be applicable for all purposes

CHANGE OF NAME

I, RAAVI BHARATHI, W/o. RAAVI NAGESWARA RAO (Old Name), D.No. 2-10-2, Nandipadu Village, Maddipadu Mandal, Prakasam Dt.-523211, A.P., I have changed my name to RAVI BHARATHI, W/o. RAVI NAGESWARA RAO (New Name), Hence forth i will be knowns as RAVI BHARATHI, W/o. RAVI NAGESWARA RAO will be applicable for all purposes

మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-కొండపి

మృతిచెందిన శ్రీరాములు

మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొండపి మండలం అనకర్లపూడి గ్రామంలో జరిగింది. అందిన వివరాల ప్రకారం.. అనకర్లపూడి గ్రామానికి చెందిన గుమ్మళ్ల సుబ్బారావు, వరమ్మల రెండో కుమారుడు శ్రీరాములు(33) అనకర్లపూడి సచివాయంలో వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గత సంవత్సరం కౌలుకు కొంతపొలం తీసుకున్నాడు. దానిలో నష్టం వచ్చింది. అలాగే శ్రీరాములు ఆరోగ్య పరిస్థితి కూడా సరిగా లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. వీటి బాధల నుంచి తట్టుకోలేక మనస్తాపానికి గురయ్యాడు. మంగళవారం పురుగుల మందు తాగి గ్రామం నుంచి పెదకండ్లగుంట పొలాల వైపు వెళ్లాడు.

శ్రీరాములు ఇంటిలోనూ, గ్రామంలోనూ ఎక్కడా కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా పొలాలలో పడిఉన్నాడు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న అతడిని వెంటనే కొండపి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే మృతి చెందాడు. శ్రీరాములు మృతి చెందడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. కొండపి ఎస్ఐ వైవి రమణయ్య కేసు నమోదు చేసి మృతదేహాన్ని కందుకూరు వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

పట్టుబడిన ట్రాక్టర్‌తో సెబ్ పోలీసులు

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని బాపట్ల సెబ్ సీఐ సుంకర శ్రీనివాసులు హెచ్చరించారు. మంగళవారం బాపట్ల నియోజకవర్గం పరిధిలోని మంతెనవారిపాలెం గ్రామంలో అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం చందోలు పోలీస్ స్టేషన్‌లో ట్రాక్టర్లను స్వాధీనం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యాప్టో నాయకులకు పోలీసుల నోటీసులు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

జనరల్ సెక్రటరీ సురేష్‌కు నోటీసు అందజేస్తున్న పోలీసు

ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం ఈ నెల 23న విజయవాడ ధర్నా చౌక్‌లో తలపెట్టిన ధర్నాకు వెళ్లవద్దని పోలీసులు మంగళవారం రాత్రి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఫ్యాప్టో నాయకులకు నోటీసులు అందజేశారు. బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి పోలీసులు ఇంటికి వచ్చి రేపటి విజయవాడ ఫ్యాప్టో ధర్నాకు వెళ్లవద్దని నోటీసు ఇచ్చినట్లు ఫ్యాప్టో ఛైర్మన్ బడుగు శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ సిహెచ్ సురేష్ తెలిపారు. రాష్ట్రవ్యాప్త ధర్నాకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం దారుణమని అన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేయడం అన్యాయమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ వైఖరి సరైంది కాదన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తాము ధర్నా చేసుకుంటుంటే అడ్డుకోవడం సరైన పద్ధతి కాదన్నారు.

తనిఖీల్లో పాల్గొన్న అధికారులు

వెట్టిచాకిరీ నిర్మూలనకు తనిఖీలు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

వెట్టిచాకిరీ, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బాపట్ల ఏఎల్ఓ వి సాయిజ్యోతి ప్రకటించారు. మంగళవారం బాపట్ల నియోజకవర్గం పరిధిలోని బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాలలో కార్మిక శాఖ, రెవెన్యూ, సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వెట్టిచాకిరీ వ్యవస్థ నిర్మూలనపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ శివప్రసాద్ మాట్లాడుతూ వెట్టి చాకిరీ నిర్మూలనకు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎవరైనా బాలలను పనిలో పెట్టుకుంటే బాల కార్మిక చట్టం కింద కేసులు బుక్ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ చంద్రశేఖర్, సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ రవి ప్రదీప్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రభాకర్, నాగరాజు, బడుగు కిషోర్ కార్మిక శాఖ సిబ్బంది రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీలో చేరికపై నేనే స్వయంగా ప్రకటిస్తా

మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్

ప్రజాశక్తి-బాపట్ల: తన రాజకీయ ప్రవేశంపై, పార్టీలో చేరికపై అభిమానులు, కార్యకర్తలు, సహచరుల అభిప్రాయాలు తీసుకుని స్వయంగా తానే ప్రకటిస్తానని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ తెలిపారు. నియోజకవర్గంలో తన రాజకీయ పున: ప్రవేశంపై వస్తున్న వివిధ మాటలకు ఆయన కళ్లెం వేశారు. తన రాజకీయ ప్రవేశంపై కొన్ని పత్రికలు, మీడియాలలో, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నమ్మవద్దన్నారు. ఇంకా అనేక పార్టీలలో చేరుతున్నట్లు వార్తలు ప్రచారం అవుతున్నాయని, తాను స్వయంగా అన్ని విషయాలు వెల్లడించే వరకు ఇటువంటి వార్తలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు. తన ప్రత్యక్ష రాజకీయ ప్రవేశానికి సంబంధించి అన్ని వివరాలు తానే స్వయంగా ప్రకటిస్తానని అన్నం సతీష్ తాను విడుదల చేసిన ఓ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ఆర్‌టిసి బస్సును చౌటగోగులపల్లి వరకు పొడిగించాలని కోరుతున్న ప్రయాణికులు

అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

ప్రజాశక్తి-పిసిపల్లి: అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలని, అందుబాటులో ఉండాలని పిసిపల్లి ఎంపిపి అత్యాల జఘన్య అన్నారు. మంగళవారం జఘన్య అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జఘన్య మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు నేరుగా చేరేవిధంగా అధికారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పిసిపల్లి మండలంలోని చెట్లను నరకవద్దని ఫారెస్టు అధికారులకు సూచించారు. 100 సంవత్సరాల నాటి చెట్లను నరకడం వలన పిసిపల్లిలో జిల్లాలోనే అధిక ఉష్ణోగ్రత నమోదైందని అధికారుల దృష్టికి తెచ్చారు. చెట్లను నరకడం వలన వర్షపాతం తగ్గుతుందని, ఎడారిగా మారుతుందని కూడా అన్నారు. వాల్టా చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. చౌటగోగులపల్లి మండల కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖలీల్ కనిగిరి నుంచి వెంకటేశ్వరపురం వచ్చే ఆర్‌టిసి సర్వీస్‌ను కిలోమీటర్ దూరంలో ఉండే చౌటగోగులపల్లి వరకు పొడిగించాలని ఆర్‌టిసి అధికారు లను కోరారు. ఈ సమావేశంలో తహశీల్దార్ కె ప్రవీణ్, ఎంపిడిఓ కె శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ ఎ నాగరాజలక్ష్మి ఉద్యానవన అధికారి దీప్తి, విద్యాశాఖ అధికారులు ఆర్ శ్రీనివాసులు, సంజీవ్, పశువైద్యులు డాక్టర్ పేరయ్య, అటవీశాఖ అధికారి ఎం సునీల్, పంచాయతీరాజ్, నీటిపారుదలశాఖ ఎఇలు తిరుపాలయ్య, రామకృష్ణారెడ్డి, వైస్ఎంపిపి బి రామకృష్ణ, మురుగుమ్మి ఎంపిటిసి చెరుకూరి సతీష్, సర్పంచుల సంఘం అధ్యక్షులు పరిమి వెంకటరావు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

వక్ర'భాష్యం'

- అనుమతి లేని పాఠశాలపై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ
- జిల్లా విద్యాధికారులు కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్నారని విమర్శ
- భాష్యం స్కూలుకు నోటీసులు ఇచ్చిన ఎంఇఒలు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల రైలు పేటలో అక్రమంగా ఏర్పాటు చేసిన భాష్యం స్కూల్‌ను భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మనోజ్, ఆర్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తూ కార్పొరేట్లకు కొమ్ము కాస్తోందని విమర్శించారు. బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారుల పనితీరు ఇందుకు నిదర్శనమని అన్నారు. బాపట్ల పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేసిన భాష్యం హైస్కూల్‌కు ఎటువంటి అనుమతులు లేకుండా గత మూడు నెలలుగా క్లాసులు నిర్వహిస్తున్నా అధికారులు చూసీచూడనట్టు వ్యవహరించడంపై అనుమానం వ్యక్తం చేశారు. పాఠశాల భవన నిర్మాణ పనులు జరుగుతున్నా, ఎటువంటి వసతులు లేకుండా 250 మంది విద్యార్థులతో తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. వీరు రేపల్లె, చీరాల భాష్యం స్కూల్స్‌లో అడ్మిషన్ అయి ఉన్నారని, ఇంత జరుగుతున్నా అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాలను సందర్శించి ఈ స్కూలుకు అనుమతులు లేవని, విద్యాశాఖ అధికారులు వచ్చి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీఈవో, డిప్యూటీ డిఇఓ, ఎంఈఓ ఎవరూ పాఠశాల వద్దకు రాకుండా సెలవులో ఉన్నామని ఎస్ఎఫ్ఐ నాయకులతో ఫోన్లో మాట్లాడారని తెలియజేశారు. మొదటిగా డీఈవోతో ఫోన్లో మాట్లాడినప్పుడు తను మరొకచోట విధుల్లో ఉన్నానని, ఎంఈఓను పంపిస్తున్నట్టు సమాధానం ఇచ్చారని తెలిపారు. ఎంఈఓను సంప్రదించగా తాను సెలవులో ఉన్నట్టు చెప్పారని, ఈ విధంగా విద్యా శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై ఎస్ఎఫ్ఐ నాయకులు మండిపడ్డారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని వెంటనే విద్యా శాఖ అధికారులపై విచారణ చేపట్టాలని, భాష్యం హైస్కూల్‌ను మూసివేసి విద్యార్థుల జీవితాలకు వారి చదువులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలకు తరలించాలని డిమాండ్ చేశారు.

పాఠశాల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు మనోజ్, ఆర్య తదితరులు

భాష్యం పాఠశాల యాజమాన్యానికి నోటీసులు ఇస్తున్న ఎంఇఒలు నిరంజన్, ప్రసాదరావు

భాష్యం పాఠశాలకు అనుమతులు లేవు

ఇదిలా ఉండగా బాపట్లలో తరగతులు నిర్వహిస్తున్న భాష్యం విద్యా సంస్థ మూసి వేయాలని మండల విద్యా శాఖ అధికారులు ఎస్ నిరంజన్, డి ప్రసాద్‌రావు యాజమాన్యానికి ఉత్తర్వులు జారీ చేశారు. పాఠశాలకు అనుమతులు లేని కారణంగా మూసివేయాలని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నోటీసులు భాష్యం విద్యా సంస్థకు అందించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవి, సుధీర్, కార్తీక్, నరేష్ పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఒంగోలుకు గుండ్లకమ్మ జలాలు

నేడు అమృత్-1 స్కీమును ప్రారంభించనున్న మున్సిపల్ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగర ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న గుండ్లకమ్మ జలాలు నేడు ఒంగోలులోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు రానున్నాయి. నగర వాసులకు రోజూ తాగునీరు ఇవ్వాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వ హయాంలో అమృత్ స్కీం-1 కింద రూ.123 కోట్లతో గుండ్లకమ్మ ప్రాజెక్టు నుంచి ఒంగోలుకు తాగునీరు సరఫరా చేసే పథకానికి శ్రీకారం చుట్టారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు నుంచి రా వాటర్ పైప్‌లైన్ ద్వారా ఒంగోలులోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు చేర్చడం ఈ పథకంలో ప్రధాన ఉద్దేశం. ఒంగోలులో మరో మూడు ఓవర్ హెడ్ ట్యాంకులు, ఒక ఫిల్టర్ బెడ్‌ను అదనంగా నిర్మించడం కూడా ఆ పథకంలో ఉన్నాయి. ఓవర్ హెడ్ ట్యాంకులు, ఫిల్టర్ బెడ్ నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. గుండ్లకమ్మ ప్రాజెక్టు నుంచి ఒంగోలులోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు దాదాపు 25 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ ఏర్పాటు పనులు మాత్రం ఇటీవలే పూర్తయ్యాయి. దీంతో గుండ్లకమ్మ ప్రాజెక్టు నుంచి ఒంగోలుకు తాగునీరు తీసుకునే కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించనున్నారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్ద ఈ పథకాన్ని ప్రారంభిస్తారు. తరువాత ఒంగోలులోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు నీటి రాకను పరిశీలిస్తారు.

గుండ్లకమ్మ ప్రాజెక్టు

ఒంగోలు ప్రజల తాగునీటి అవసరాలకు ఇప్పటి వరకు సాగర్‌నీటి మీదనే ఆధారపడుతున్నారు. సాగర్‌నీటితో రామతీర్థం జలాశయం నింపి, అక్కడ నుంచి ఒంగోలులోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు తరలించి ప్రజలకు అందిస్తున్నారు. ఎప్పుడైనా సాగర్ జలాలు రావడం ఆలస్యం అయితే ఒంగోలు ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొని ఉంది. ఇకమీదట సాగర్ జలాలతోపాటు గుండ్లకమ్మ ప్రాజెక్టులోని నీటిని కూడా ఒంగోలు నగరవాసుల తాగునీటి అవసరాలకు తీసుకోనున్నారు. ప్రాజెక్టులో ఎప్పుడు నీరుంటే అప్పుడు ఒంగోలు ప్రజల అవసరాలకు తరలించే వెసులుబాటు ఉంది. దీంతో తాగునీటి అవసరాల కోసం సాగర్ జలాలవైపు ఎదురు చూడాల్సిన పరిస్థితి నుంచి నగర వాసులకు కొంత విముక్తి చేకూరినట్లే. అమృత్ స్కీం-1లో రూ.123 కోట్లతో చేపట్టిన పనులు ప్రణాళిక ప్రకారం మొత్తం పూర్తి కాకపోయినప్పటికీ అందులో ప్రధానమైన పని ప్రాజెక్టు నుంచి ఒంగోలుకు పైప్‌లైన్ ఏర్పాటు చేసే పని మాత్రం పూర్తి అయ్యింది. అమృత్ స్కీం-1 ప్రణాళికలో ప్రతిపాదించిన మొత్తం పనులు 100 శాతం పూర్తి చేసి, ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో అమృత్ 2.0లో దాదాపు రూ.373 కోట్లతో ఈ ఏడాది మంజూరైన పథకం కూడా పూర్తి చేస్తే ఒంగోలు నగర వాసులకు పైప్‌లైన్ ద్వారా రోజూ తాగునీరు అందించేందుకు మార్గం సుగమమవుతుంది.

వర్షం పడితే వాగులే..

- పంట కాలువలను తలపిస్తున్న పొదిలి రోడ్లు
- వర్షం, మురుగునీటితో నిండిపోయిన ప్రధాన రహదారి

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి పట్టణంలో రహదారులు, మురుగు కాలువల పరిస్థితి అధ్వానంగా ఉంది. కొద్దిపాటి వర్షం కురిస్తేనే వీధులన్నీ జలమయమవుతున్నాయి. మంగళవారం సాయంత్రం పొదిలి పట్టణంలో కురిసిన కొద్దిపాటి వర్షానికి ప్రధాన రహదారిపైకి వర్షపు నీటితో పాటు మురుగు కాలవలో నీరు పొంగి ప్రవహించడంతో వాహన చోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సుమారు అరగంట పాటు పడిన ఈ వర్షానికి ఎక్కడికక్కడ కాలువలు మూసుకుపోవడంతో మురుగునీరు రోడ్డుపై చేరింది. పట్టణంలో ప్రధానంగా తహశీల్దారు కార్యాలయానికి వెళ్లే తాలూకా ఆఫీస్ వీధి వద్ద మురుగు కాలువ పూర్తిగా మూసుకుపోవడంతో నీరు నిలిచి ప్రజలు ఇబ్బంది పడ్డారు. అదేవిధంగా పట్టణంలోని మార్కాపురం అడ్డరోడ్డు నుంచి అడుగడుగునా ప్రధాన రహదారికి ఇరువైపులా దుకాణాల యజమానులు మట్టిపోసి మెరక చేయడంతో వర్షపు నీరు రోడ్డు మీదకు చేరుతోంది. దీంతో వాహనాలు వెళ్లేటప్పుడు వర్షపు నీరు పాదచారుల మీద పడి తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ మార్గంలో మండల పరిషత్ కార్యాలయం, రిలయన్స్ ట్రెండ్, గ్యాస్ ఆఫీస్, ఆంజనేయ స్వామి సెంటర్, జహంగీర్ బాషా బజార్, ఉడుముల హాస్పిటల్, తెలుగు బాప్టిస్ట్ చర్చి ఎదురు, పెద్ద మసీదు సమీపంలోని పాత పోస్ట్ ఆఫీస్, చిన్న బస్టాండ్ నుంచి ఒంగోలు మార్గంలో ఇలా చెప్పుకుంటూ పోతే అడుగడుగునా వర్షపు నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ అసౌకర్యానికి గురవుతున్నారు. అయినా రాజకీయ నాయకులు కానీ అధికారులు కానీ పట్టించుకోవడంలేదని విమర్శిస్తున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మార్కాపురం పర్యటన సందర్భంగా హామీ ఇచ్చిన ప్రకారం పొదిలి పట్టణంలో మురుగు కాలువల అభివృద్ధికి, విస్తరణకు ఉద్దేశించిన రూ.11 కోట్లు త్వరగా మంజూరు చేసి పనులు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

తాలూకా ఆఫీస్ వీధి వద్ద రహదారిపైకి చేరిన మురుగునీరు దాటేందుకు బాలుడి ఆరాటం

పెద్దమసీదు-పాతపోస్టాఫీస్ వద్ద ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

గుంటూరు ఛానల్‌ను

పర్చూరు వరకు పొడిగించాలి

రైతు సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి-పర్చూరు

గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించాలని ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు డిమాండ్ చేశారు. అఖిలపక్ష రైతుసంఘాల ఆధ్వర్యంలో స్థానిక కొల్లా వారి కల్యాణ మండపంలో రైతు సదస్సు జరిగింది. సదస్సులో ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు మాట్లాడారు. నీటి వనరులతోనే రైతుల అభివృద్ధి సాధ్యమని అన్నారు. తాగు, సాగునీటి సౌకర్యం కోసం ఎనిమిది దశాబ్దాలుగా పోరాటం చేయాల్సిన దుస్థితి బాధాకరమన్నారు. గుంటూరు ఛానల్ విస్తరణకు రాష్ట్రంలోని ప్రధాన పార్టీలన్నీ హామీ ఇచ్చినప్పటికీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. భూసేకరణ ప్రకటన జారీ చేసి అవసరమైన నిధులు రూ.113 కోట్లు విడుదల చేయకపోవడం దారుణమన్నారు. కామ్రేడ్ కొల్లా వెంకయ్య లాంటి ఎందరో నాయకులు దశాబ్దాలుగా గుంటూరు ఛానల్ కార్యరూపం దాల్చాలనే ఉద్దేశంతో పోరాటం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గోదావరి జిల్లాలు ఎప్పుడూ పచ్చగా కళకళలాడుతూ ఉండటానికి కారణం నీటి లభ్యతేనని వివరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి భూసేకరణకు అవసరమైన నిధులు విడుదల చేసి.. పనులు చేపట్టాలని కోరారు. లేకుంటే అఖిలపక్షాల ఆధ్వర్యంలో ఆందోళన చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. సభకు ఎఎంసి మాజీ ఛైర్మన్ నరిశెట్టి ఆచార్యులు అధ్యక్షత వహించారు. సమావేశంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి తల్లపనేని రామారావు, ఉపాధ్యక్షులు బండి శంకరయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య, తోకల కష్ణమోహన్, తోట శివనాగేశ్వరరావు, నరిశెట్టి ఆచార్యులు, పి.వేణుగోపాల్, కుర్రా సుబ్బారెడ్డి, కల్లూరి శ్రీనివాసరావు, కె.అజయ్‌కుమార్, కుర్రా హరిబాబు, అడ్డగడ వెంకటేశ్వర్లు, ఒ.నరసింహారావు పాల్గొన్నారు.

కసాయి తండ్రి అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి

ప్రజాశక్తి-కనిగిరి, ఒంగోలు క్రైం

కనిగిరి మండలం, ఎన్‌గొల్ల పల్లి చెరువు సమీపంలో కన్న కూతురు మంజులను అతి కిరాతకంగా బండరాయితో మోది చంపిన తండ్రి వెంకటేశ్వర్లును పోలీసులు సిఎస్‌పురం మండలం, పెదగోగులపల్లి బస్‌స్టాప్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముద్దాయి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన బండరాయి, ధరించిన దుస్తులను స్వాధీనం చేసుకున్నారు. నేరం విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా ఎస్పీ మల్లికాగర్గ్ కేసును సీరియస్‌గా తీసుకొని పోలీసులకు పలు సూచనలుచేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు క్రైమ్ అడిషనల్ ఎస్పీ శ్రీధర్, కనిగిరి ఎస్‌డిపివో ఆర్ రామరాజు, కనిగిరి సిఐ ఎ.శివరామకృష్ణారెడ్డి ప్రత్యేక బృందాలతో కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి.. సిబ్బందితో ముద్దాయిని అరెస్ట్ చేశారు. నేరం జరిగిన 7 గంటల్లోపే కేసును చేధించిన క్రైమ్ అడిషనల్ ఎస్పీ శ్రీధర్, కనిగిరి ఎస్‌డిపివో ఆర్ రామరాజు, కనిగిరి, పామూరు సిఐలు ఎ శివరామకృష్ణారెడ్డి, కె.శ్రీనివాసరావు, కనిగిరి ఎస్‌ఐ డి.ప్రసాద్, దర్యాప్తులో పాల్గొన్న పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. మద్యానికి బానిసై.. కుటుంబ కలహాలతో కన్నతండ్రే కనిగిరి పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల వద్దకు వెళ్లి కుమార్తె మంజులను ఆటోలో ఎన్‌గొల్లపల్లి వద్దకు తీసుకెళ్లి.. బండరాయితో కిరాతకంగా ముఖంపై మోది హతమార్చినట్లు ఎస్పీ తెలిపారు.

చలో విజయవాడను జయప్రదం చేయండి

ఒంగోలు నగరంలో మున్సిపల్ కార్మికుల బైక్ ర్యాలీ

బైక్ ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

తమ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24న మున్సిపల్ కార్మికులు చేపట్టిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్(సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ నగరంలోని ప్రధాన వీధులలో కొనసాగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, సిఐటియు నగర కార్యదర్శి టి.మహేష్ మాట్లాడారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని నాడు పాదయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇస్తామని కూడా హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీని జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చలేదని విమర్శించారు. మున్సిపల్ కార్మికులను ఆప్కాస్‌లో ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేసినందున వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏ ఒక్కటీ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 60ఏళ్లు పై బడిన కార్మికులను అనేక మందిని నిలుపుదల చేశారని, ప్రమాదాల్లో చనిపోయిన వారు, ఆరోగ్యం బాగలేని వారికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఖాళీలు ఏర్పడ్డాయని తెలిపారు. ఖాళీ స్థానాలను భర్తీ చేయాలని ఎన్నిసార్లు ప్రభుత్వానికి, ఆప్కాస్ అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేదని చెప్పారు. రిటైర్డ్ అయిన కార్మికులకు ఎలాంటి బెనిఫిట్స్ ఇవ్వడం లేదని, చనిపోయిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంజినీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికులకు స్కిల్డ్, సెమీ స్కిల్డ్ ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు. స్థానికంగా ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలోనూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన క్యాబ్ డ్రైవర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న చేపట్టిన ఛలో విజయవాడ కార్యక్రమానికి కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, ఎస్‌కె హుస్సేన్, యూనియన్ నగర కార్యదర్శి యు కుమారి, నాయకులు టి విజయమ్మ, కె బాలకృష్ణ, ఎం సింహాద్రి, బి చిన్నబ్బాయి, కె చిన్న యాకోబు, కె బుల్లబ్బాయి, రాగి రాములు, కె మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

రూ.50 వేలు అందజేస్తున్న వెలిగండ్ల టిడిపి నాయకులు

అన్నా క్యాంటీన్‌కు రూ.50 వేలు అందజేత

ప్రజాశక్తి-వెలిగండ్ల

కనిగిరిలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జననీ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌కు వెలిగండ్ల మండలం కంకణంపాడు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, టిడిపి సీనియర్ నాయకులు చిలకల వెంకటకష్ణారెడ్డి, వెంకటలక్ష్మమ్మ కుమారులు చిలకల వెంకటఅంకిత, ప్రనీత్‌రెడ్డి, చిలకల నాగదుర్గ ప్రదీప్‌రెడ్డిల జన్మదినం సందర్భంగా రూ.50 వేల నగదును అన్నా క్యాంటీన్ నిర్వహకులకు అందజేశారు. మంగళవారం టిడిపి సీనియర్ నాయకులు దొడ్డ వెంకటసుబ్బారెడ్డి మరియు పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్రెడ్డి ద్వారా ఈ నగదును ఇచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్, ఉపాధ్యక్షులు గొప్పరాజు లక్ష్మీనారాయణ, కొండు భాస్కర్‌రెడ్డి, కంకణంపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు మేడం మహేశ్‌రెడ్డి, పోకల పుల్లారెడ్డి, చిలకల లక్ష్మీరెడ్డి, బత్తుల నారాయణరెడ్డి, మాల కొండయ్య(మాస్), కిషోర్, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

కొమ్మమూరు కాలువ పరిధిలో

వరి సాగు ప్రశ్నార్ధకం

సాగు నీరు లేక నెర్రెలిచ్చిన పొలం

మాగాణి సాగుకు సరిపడా సాగు నీరు రాని దుస్థితి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది. రైతులు ఏరువాక పట్టి రెండు నెలలు గడుస్తోంది. వ్యవసాయ సీజన్ సకాలంలో ప్రారంభం అవుతుందన్న ఆశతో రైతులు దుక్కులు దున్ని వరి సాగు కోసం మాగాణి భూములు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ ఖరీఫ్ సీజన్ వార్షిక ప్రణాళిక మేరకు 67 టి.ఎం.సిల నీరు విడుదలకు ప్రభుత్వం ఆమోదించింది. జిల్లాలో 3.79 లక్షల ఎకరాల ఆయకట్టు భూములకు కొమ్మమూరు కాల్వల ద్వారా సాగునీరు అందాల్సి ఉంది. గత కొంత కాలంగా కురుస్తున్న వర్షాలకు భూములు తడిచాయే తప్ప వరి నాట్లు పడే పరిస్థితి లేకపోయింది. జూన్ నెలలో మంచినీటి అవసరాల కోసం చెరువులు నింపుకునేందుకు కొంత మేర నీరు కొమ్మమూరు కాలువ ద్వారా వదిలారు. కొందరు రైతులు ఎద పద్ధతిలో వరి సాగుకు సిద్ధపడ్డారు. కానీ గత నెలలో కురిసిన వర్షాలకు మొలక దశలోనే ఉన్న వరి పైరు దెబ్బతింది. దీంతో రైతులు కొన్ని చోట్ల వరి నార్లు పోసి నాట్లు వేసేందుకు సిద్ధపడ్డారు. జిల్లాలోని వేమూరు, రేపల్లె వ్యవసాయ డివిజన్లలోని మాగాణి భూములకు కృష్ణా పశ్చిమ కాలువ ద్వారా కొంత మేర సాగు నీరు విడుదల అవుతున్నందున వరి నాట్లు పడుతున్నాయి. కానీ ప్రకాశం బ్యారేజి నుంచి దిగువకు కృష్ణా కాలువ ద్వారా దిగువన కొమ్మమూరు కాలువ ద్వారా సరిపడా సాగు నీరు రానందున వరిసాగు ఆలస్యమవుతోంది. దుగ్గిరాల లాకుల నుంచి దిగువ ప్రాంతంలో గత నెలలోనే వరి నాట్ల కోసం రైతులు సన్నద్ధమయ్యారు. ఆగష్టు నెలాఖరు వస్తున్నా గానీ కొమ్మమూరు కాలువ పరిధిలో మాగాణి సాగు కోసం సాగునీటి విడుదల విషయమై స్పష్టత లేకుండా పోయింది. బాపట్ల, చీరాల, చినగంజాం ప్రాంతాల్లో లక్ష ఎకరాలకు పైగా వరిసాగు పడాల్సి ఉంది. అయితే వర్షాలు సక్రమంగా పడక పోవడం, డ్యామ్‌లకు సరిపడా నీరు చేరక పోవడంతో వరి సాగుకు సిద్ధపడాలా? లేక ఆరుతడి పంటలు వేసుకోవాలా? అని రైతులు సందిగ్ధంలో ఉన్నారు. బోరు వసతి ఉన్న రైతులు నార్లు వేసుకొని పంట కాలువకు నీరు వచ్చాక నాట్లు వేద్దాం అనే ఆలోచన చేస్తున్నారు. అధికారులు మాత్రం కాలువ చివరి భూములకు సాగునీరు చేరేందు కోసం వారాబందీ విధానం అమలు చేయాలని ఇటీవల నిర్ణయించారు. ఈ ఏడాది కూడా పంట కాలువలకు సక్రమంగా మరమ్మత్తులు జరిగింది లేదు. ఆయకట్టు చివర భూములన్నింటికీ సాగునీరు అందేలా చర్యలు తీసుకోవలసిఉంది. కొమ్మమూరు కాలువతో పాటు ప్రధానమైన 5 కాల్వల ద్వారా ఆయకట్టు భూములకు సాగునీరు చేరాలి. జిల్లాలోని పంటకాలువలకు 66 ప్రాంతాల్లో మరమ్మతులు చేయడానికి రూ.6.8 కోట్ల నిధులు మంజూరయ్యాయి. నామినేషన్ పద్ధతిలో కొన్ని, టెండర్ విధానంలో కొన్ని పనులు చేపట్టారు. కానీ ఎక్కడా కూడా పనులు సక్రమంగా జరిగింది లేదు. పంట కాలువల్లో పూడికలు, గుర్రపు డెక్క తొలగించని కారణంగా కాలువ చివరి భూములకు సాగు నీరు వెళ్లే వీలు లేకుండా పోతోంది.

ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వర్షాలు పడకముందే అన్ని పంటకాలువల, మురుగు కాలువల మరమ్మత్తు పనులు పూర్తి చేస్తేనే పంట పొలాలకు సక్రమంగా సాగునీరందడం సాధ్యపడుతుంది. పశ్చిమ డెల్టాలో ఉన్న అన్ని పంట కాలువలు కూడా పూడిక తీయక, గుర్రపు డెక్క విపరీతంగా చేరినందున సాగు నీరు దిగువకు రావడం కష్టంగా మారింది. బాపట్ల జిల్లాలోని దిగువ పంటపొలాలకు కొమ్మమూరు కాలువ ద్వారా సక్రమంగా సాగునీరు చేరాలంటే నీటిమట్టాన్ని సరిపడా ఉంచాలి. కానీ కట్టలు పటిష్టంగా లేనందున పూర్తిస్థాయిలో నీటి విడుదల సాధ్యపడటం లేదు. దీంతో కొమ్మమూరు కాలువ పరిధిలో మాగాణి సాగు ప్రశ్నార్ధకవుతోంది.

అధ్వాన స్థితిలో పర్చూరు రహదారులు

- ప్రమాదాలకు గురౌతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - పర్చూరు

రహదారులు అద్వాన్నంగా మారాయి. దానివల్ల వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదా లకు గురౌతున్నారు. రోజువారీ వందల సంఖ్య లో వాహనాలతో రద్దీగా ఉండే ప్రధాన మైన ఆర్అండ్బి రహదారులు సైతం దెబ్బతిని గోతులుపడి ఎత్తు పల్లాలుగా ఉన్నా పట్టించుకునే నాథుడే లేడు. దీనికి తోడు ఎత్తు పల్లాలుగా మారిన రోడ్లలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదా లకు గురౌతున్నాయి. ఇటీవల పర్చూరు నుండి చీరాలకు ప్రయాణికులతో వెళుతున్న ఆటో స్థానిక జివిఎం పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో రహదారి ఎత్తు పల్లాలుగా ఉన్నందున అదుపుతప్పి పక్కనే ఉన్న వాగులోకి దూసుకెళ్లింది. ఈ ప్రమా దంలో ఒకరు మృతి చెందగా పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇలాంటి సంఘట

పర్చూరు - యద్దనపూడి రహదారి దుస్థితి

నలు అనేకం జరుగుతున్నాయి. పర్చూరు - యద్దనపూడి, పర్చూరు - చీరాల, పర్చూరు - ఇంకొల్లు వెళ్లే ఆర్అండ్బి రహదారుల పరిస్థితి చెప్పేందుకు వీలు లేనంత సమస్యాత్మంగా మారాయి. కారంచేడు నుండి స్వర్ణ రహదారి పరిస్థితీ అద్వాన్నంగా మారింది. రాత్రి వేళల్లో రహ దారుల్లో గుంటలను గుర్తించలేని వాహన దారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో రోడ్లపై వర్షపు నీళ్లు చేరి గుంటలు నిండి, ఆ గుంటలను గుర్తించలేక ప్రమాదాలు జరుగు తున్నాయి. జిల్లా కేంద్రమైన బాపట్లకు పర్చూరు నుండి చెరుకూరు మీదుగా రాకపోకలు సాగించాల్సి ఉంది. ఈ రోడ్డులో ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయి. ఇంత ప్రాధాన్యత కలిగిన రహదారి కూడా గుంతల మయమైంది. ఎగుడు దిగుడుతో రోడ్లు అద్వాన్నంగా ఉన్నప్ప టికీ ప్రజాప్రతి నిధులు, అధికారులు పట్టించుకోవడంలేని ఆయా గ్రామాల ప్రజలు, వాహన దారులు వాపోతున్నారు. రోడ్ల తీరు చూసి వాహన చోదకుల అవస్తలు గమనించి ఇప్పటికైనా అధికారులు స్పందించి దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఏరియా వైద్యశాల రోడ్డులో గొయ్యివద్ద ప్రమాద సూచికలు

ప్రమాదం అంచున ప్రయాణం..

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ఏరియా వైద్యశాల రోడ్డు ప్రమాద భరితంగా మారింది. మసీదు నుండి కొత్తపేటకు ప్రధాన రహదారిలో రోడ్డు మధ్యలో పెద్ద గొయ్యి ఏర్పడింది. గత కొన్ని రోజుల నుండి కొద్దికొద్దిగా రోడ్డు కుంగుతూ సోమవారం వేకువ జామున ఒక్కసారిగా పెద్ద గొయ్య ఏర్పడింది. హాస్పటల్ నిర్వాహకులు ప్రమాదానికి చిహ్నంగా రెడ్ బోర్డును ఏర్పాటు చేశారు. దీంతో పలువురు వాహనదారులు అప్రమత్తమై ప్రమాదం నుండి తప్పించుకున్నారు. ప్రజలు రాకపోకలు సాగిస్తూ ఉండటంతో రాబోయే రోజుల్లో మరింత ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉందని స్థానికులు అంటున్నారు. నిత్యం అదే రోడ్డులో ప్రజా ప్రతినిధులు, అధికారులందరూ ప్రయాణిస్తున్నప్పటికీ రోడ్డు కుంగుతున్న తీరు గమనిస్తూ కూడా చర్యలు చేపట్టకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాలు నివారించాలని ప్రజలు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా తాత్కాలికంగా గొయ్యిపైన గ్రావెల్ తోలి మమ అనిపించారు.

ప్రజలతో మాట్లాడుతున్న వైసిపి ఇన్ఛార్జి కృష్ణచైతన్య

ఆదర్శవంతంగా సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల పథకాల ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా ఉన్నాయని శాప్నెట్ కార్పొరేషన్ ఛైర్మన్, వైసిపి ఇన్ఛార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని అన్నారు. మండలంలోని మక్కెనవారిపాలెంలో గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులు ఆయన ఘన స్వాగతం పలికారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. సంక్షేమంలో టిడిపికి, వైసిపికి పోలికే లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సిఎం జగన్ నూరుశాతం అమలు చేస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికలలో మళ్లీ సిఎంగా జగన్మోహన్రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, ఓరుగంటి కోటిరెడ్డి, సర్పంచులు, ఎంపిటీసీలు పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నుంచి గ్రామాలకు వెళ్లే పంచాయతీరాజ్ రహదాలు మరమ్మతులు లేక అధ్వానంగా తయారయ్యాయి. గంజివారిపల్లి నుంచి గుర్రపుశాల వరకూ ఉన్న తారు రోడ్డు పరిస్థితి కూడా అదే తీరుగా ఉంది. తారు, కంకర లేచిపోవడంతో రహదారిపై గుంతలు పడ్డాయి. దీంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. 12 కిలో మీటర్ల పొడవునా రహదారి గుంతలతో తయారవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. అదేవిధంగా యర్రగొండ పాలెం 565 జాతీయ రహదారి నుంచి గంగపాలెం వరకూ బిటి రోడ్డు నిర్మించినట్లు తెలిపారు. అయితే గుత్తేదారునికి బిల్లులు చెల్లించకపోవడంతో ఆ రహదారిలో ఐదు చోట్ల కల్వర్టులు, నర్సాపాలెం, గంగపాలెం గ్రామాల వద్ద సిమెంట్ రోడ్డు నిర్మించలేదు. బోయలపల్లి నుంచి అమానుగుడిపాడు పంచాయతీ రాజ్ రోడ్డు ఆరు కిమీ పొడవున గుంతలు పడి రాళ్లు పైకి లేశాయి. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారులకు మరమ్మతులు చేపట్టాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

పట్టని పారిశుధ్యం..విజృంభిస్తున్న వ్యాధులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఏటా జులై, సెప్టెంబరు నెలల మధ్య అంటువ్యాధులు ప్రబలుతుంటాయి. ఇలాంటి సమయంలోనే పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యారోగ్యశాఖ వార్షిక ప్రణాళికలో పేర్కొంటుంది. వర్షాకాలం ప్రారంభమవ్వడంతో దోమలు విజృంభిస్తాయి. దీంతో సాధారణం నుంచి ప్రాణాలు తీసే విషజ్వరాల వస్తాయి. డెంగీ, మలేరియా, టైఫాయిడ్, గన్యా వంటి ప్రాణాంతక జ్వరాలకు హడలెత్తిస్తాయి. యర్రగొండపాలెం పట్టణంలో 17వేల జనాభా నివసిస్తున్నారు. ఐతే దోమల నివారణలో అధికార యంత్రాంగం విఫలమవుతోంది. ఫాగింగ్ యంత్రాలు మూలనపడ్డాయి. మురుగు కాలువల్లో చల్లే మందు డబ్బాలు పంచాయితీ కార్యలయంలోనే ఉన్నాయి. దోమల నివారణ పేరిట ర్యాలీలు, సదస్సులు జరిపే ప్రజాప్రతినిధులు, అధికారులు. కట్టడి చర్యలు తీసుకోవట్లేదు.

కాల్వల్లో పేరుకపోయిన ప్లాస్టిక్, చెత్త

కదలని మురుగు.. : ప్రధాన డ్రెయిన్లు, అంతర్గత మురుగు కాల్వలు ఆక్రమణకు గురయ్యాయి. పూడిక తీయడంలేదు. ఎక్కడైనా పూడిక తీసినా పూర్తిగా తొలగడం లేదు. ప్లాస్టిక్ వ్యర్థాలతో కాల్వల్లో మురుగు ముందుకు కదలడంలేదు.

పురవాసం వేదనాభరితం.. : పగలు, రాత్రి తేడా లేకుండా దోమలతో ఇబ్బంది పడుతున్నామని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ ఆధ్వానంగా ఉంది. ఎక్కడి చెత్త, మురుగు అక్కడే ఉంటుంది. ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు, మురుగు, చెత్తాచెదారాలు పేరుకుపోతున్నాయి. చైతన్య నగర్, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతం, కొలుకుల రోడ్డు, వినుకొండ రోడ్డు, పున్నయ్య మిల్లు ప్రాంతం, రజకవీధి, ఒంగోలువారి వీధి, ఎస్టీకాలని, సుందరయ్య కాలని, అంబేద్కర్ నగర్, ఇజ్రాయేలుసేట, ఇందిరానగర్, వస్తాద్గారివీధి, పుల్లమ్మ చును, ఆసిఫ్ నగర్ ప్రాంతాల్లో మురుగు రోడ్డుపైనే ఉంటోంది. సీజనల్ వ్యాధులతో పట్టణవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

డ్రైనేజీ కాలువల్లో చెత్త పడేయొద్దు..: పట్టణంలోని ప్రధాన మురుగు కాలువల్లో పూడిక తొలగించేలా చర్యలు తీసుకున్నామని పంచాయితీ కార్యదర్శి ఈదుల రాజశేఖరరెడ్డి తెలిపారు. కాలువల్లో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా సహకరించాని కోరారు. దోమల నివారణకు ఫాగింగ్ చేసేలా, కాలువల్లో రసాయనం చల్లించేలా, ఆయిల్ బాల్స్ వేసేలా చర్యలు చేపడతామని తెలిపారు.

ఇఒ రాజశేఖరరెడ్డి

ఎస్డబ్ల్యుపిసి నిర్మాణాలు వేగవంతం చేయండి

కలెక్టర్ దినేష్కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల (ఎస్డబ్ల్యుపిసి) నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ ఏఎస్ దినేష్కుమార్ ఆదేశించారు. ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అభివద్ధి పనులపై సమీక్షించారు. ఎస్డబ్ల్యుపిసి షెడ్డుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. వీటికి సత్వరమే బిల్లులను చెల్లిస్తున్నందున పనులు వేగంగా చేయాలని అన్నారు. పనులు ప్రారంభం కాని గ్రామాలలో అవసరమైన స్థలం, కాంట్రాక్టు సంస్థలను వారంలో గుర్తించాలని ఆదేశించారు. తడి, పొడి చెత్తను ఇళ్ల వద్దే వేరు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో లే అవుట్లకు అనుమతులు ఉన్నాయో, లేవో సెప్టెంబరు 15నాటికి తనకు నివేదించాలని కోరారు. జలజీవన్ మిషన్లో ప్రతి ఇంటికీ తాగునీటి సరఫరాకు పైపులైన్ల నిర్మాణ పనులను వేగంగా చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో చీమకుర్తి వెనుకబడి ఉండడంపై అసంతప్తి వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వారి సమస్య తెలుసుకోవాలని అన్నారు. జలశక్తి అభియాన్ పనులు వచ్చే నెల మొదటి వారానికి పూర్తి చేయాలన్నారు. ముగింపు దశలో ఉన్న సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్లను ఈ నెలాఖరుకు పూర్తి చేసి ఆయా శాఖలకు అప్పగించాలని పిఆర్ ధికారులకు గడువు విధించారు. పాఠశాలల అభివద్ధికి ప్రభుత్వం

వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ దినేష్కుమార్

చేపట్టిన చర్యలకు తోడు వాటి పూర్వ విద్యార్థుల సహకారం తీసుకోవాలని సూచించారు. "మన బడి-మన బాధ్యత" కార్యక్రమంలో పూర్వ విద్యార్థులను భాగస్వాములను చేయాలని ఎంఈఒలకు సూచించారు. అంగన్వాడీలలో హాజరును ప్రతి రోజూ చూసి నమోదైన పిల్లలందరూ అంగన్వాడీలకు వచ్చేలా చూడాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలోనూ బాల్య వివాహాలు జరగరాదని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో బాల్య వివాహాల వలన ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు, చట్టపరమైన శిక్షలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. సమావేశంలో డిపిఒ నారాయణరెడ్డి, డ్వామా పీడీ కె శీనారెడ్డి, పిఆర్ఎస్ఈ కొండయ్య, డిఈఒ వివిఎస్ సుబ్బారావు, సచివాలయాల నోడల్ ఆఫీసర్ ఉషారాణి, సిపిఒ డి వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ, మెప్మా పీడీ టి రవికుమార్, జిల్లా మత్స్య శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారి వై గోపీచంద్, డిఎస్ఓ ఉదయభాస్కర్, ఐసిడిఎస్ పీడీ మాధురి, ఓడా వైస్ ఛైర్మన్ నిరంజన్రెడ్డి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ గ్లోరియా పాల్గొన్నారు.

రామాపురం ఘటనపై డీఎస్పీ విచారణ

ప్రజాశక్తి - చీరాల

రామాపురంలో ఇటీవల రెండు వర్గాల మధ్య చోటుచేసుకున్న ఘటనకు సంబంధించి జాతీయ మత్యశాఖ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు ఆధ్వర్యంలో మంగళవారం డిఎస్పీ ప్రసాదరావుని కలిశారు. ఈక్రమంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిఎస్పీ కూడా ఒక్కొక్కరితో విడివిడిగా మాట్లాడారు. విడివిడిగా స్టేట్మెంట్ రికార్డు చేశారు. అయితే అప్పలరాజు ఘర్షణ ఇరువురి తోడికోడళ్ల మధ్య జరిగిందని, ఇదికాస్త చిలికి చిలికి గాలివానగా మారిందన్నారు. గ్రామంలో శాంతియుత వాతావరణం ఉండేలా చూడాలని డిఎస్పీని కోరారు. డిఎస్పీ వారితో సుదీర్ఘంగా చర్చించి సమస్యను తెలుసుకున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా గ్రామస్థులు ఉండాలని సూచించారు. రెండు వర్గాలతో చర్చించి సమస్యలు లేకుండా చూస్తామని డిఎస్పి హామీ ఇచ్చారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటనపై విచారణ జరుపుతున్నామని అన్నారు. డిఎస్పీని కలిసిన వారిలో సున్నపు సుబ్బారావు. అవల శ్రీనివాసరావు, చింతంగారి రాము, వాయల సర్దారీ, మస్తాన్, పొందూరి శ్రీను, వెంకటేశ్వర్లు, మహిళలు ఉన్నారు.

మత్స్యకారులతో మాట్లాడుతున్న డిఎస్పి

ఓటు హక్కు తొలగించడం జరగదు

ప్రజాశక్తి - పర్చూరు

దరకాస్తు చేసుకున్నంత మాత్రాన ఓటు హక్కు తొలగించడం సాధ్యం కాదని ఈఆర్ఒ, మెప్మా పిడి వెంకటనారాయణ అన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో పర్చూరు నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశం నిర్వహించారు. ప్రతి దరఖాస్తును సమగ్ర విచారణలో వెల్లడైన అంశాల ఆధారంగా నిర్ణయం తీసుకుంటారని అన్నారు. జిల్లాలో ఓట్ల తొలగింపుకు 21వేల దరఖాస్తులు రాగా పర్చూరు నియోజకవర్గం లోనే 10వేల వరకు ఉన్నట్లు తెలిపారు. ఇందులో 3 వేల వరకు మృతి చెందిన వారు ఉంటారని అన్నారు. 5కు మించి దరఖాస్తు చేసినవారి జాబితా రూపొందిస్తున్నామని అన్నారు. దీనిపై ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎవరు, ఎక్కడ నుంచి దరఖాస్తు చేశారనేది తెలుసుకునేందుకు ఎన్నికల సంఘంలో సాంకేతిక నిపుణులు పరిశీలిస్తారని చెప్పారు. మార్టూరులో దరఖాస్తులపై ఒక వ్యక్తి తాను చేయలేదని అన్నారు. మరొక వ్యక్తి గ్రామంలో లేరని తెలిపారు. ఇంకొల్లు గొల్లపాలెంలో ఒకే వ్యక్తి 165ఓట్లు తొలగింపుకు దరఖాస్తు చేశారని ఒక నాయకుడు ఈఆర్వో దృష్టికి తెచ్చారు. అనంతవరంలో 228ఓట్లు తొలగింపుకు దరఖాస్తు చేశాడన్నవ్యక్తి అసలు గ్రామంలోనే లేడని తెలిపారు. తమ ఓట్లను ఎలా తొలగిస్తారంటూ టీడీపీ నాయకులు తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. అక్రమ దరకాస్తులు చేసిన వారిని శిక్షించాలని కోరారు.

తహశీల్దారు కార్యాలయం వద్ద టిడిపి నేతలు

కలెక్టర్ రంజిత్ బాషా ఆకస్మిక తనిఖీ

- తహశీల్దారు కార్యాలయంలో దస్త్రాల పరిశీలన
- సచివాలంలో సిబ్బంది సేవలపై ఆరా తీసిన కలెక్టర్
- పాఠశాలలో విద్యార్థులకు గణితం బోధించిన కలెక్టర్

ప్రజాశక్తి - కర్లపాలెం

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కలెక్టరు పి రంజిత్ బాషా అన్నారు. కర్లపాలెంలో ఆయన మంగళవారం విస్తృతంగా పర్యటించారు. తొలుత తహశీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఓటర్ల జాబితాపై సమీక్షించారు. సంక్షిప్త సవరణ, ఓటర్ల జాబిత సర్వే ప్రక్రియకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించారు. బిఎల్ఓలతో సమీక్షించారు. కర్లపాలెం సచివాలయాన్ని తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఆధార్ నవీకరణ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. సచివాలయంలో దస్త్రాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల జాబితాను పరిశీలించారు. సచివాలయానికి వచ్చిన పౌరులను అడిగి సిబ్బంది సేవలపై ఆరా తీశారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించేలా అధికారులు పని చేయాలని అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత

తహశీల్దారు కార్యాలయంలో తనిఖీ చేస్తున్న కలెక్టర్

పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు అభివృద్ధి పనులను పరిశీలించారు. విద్యాబోధనలో ప్రమాణాలు పాటించాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. 10వ తరగతి గదిలోకి వెళ్లిన కలెక్టర్ ఉపాధ్యా యుడిలా చాక్ పీస్ తీసుకుని 20నిమిషాలపాటు విద్యార్థుల కు పాఠాలు చెప్పారు. గణితశాస్త్రంలో చతురస్రం, దీర్ఘ చతురస్రం, త్రిభుజం, వృత్తం, సమాంతరాలు, వాటి విలువలు కనుగొనడంపై ప్రశ్నలు వేస్తూ విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టారు. గణితంలోని మూల చిత్రాలను బోర్డుపై రాసి విద్యార్థులకు వివరించారు. వాటిని వినియో గించే విధానంపై అవగాహన కల్పించారు. గణితశాస్త్రంలో మూలాలను తెలుసుకొని విద్యనభ్యసిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు వివరించారు. గత ఏడాది 27మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరుకాగా 20మంది మాత్రమే ఉత్తీర్ణులు కావడంపై ఆరా తీశారు. విద్యాబోధనలో లోపాలతోనే ఉత్తీర్ణతశాతం తగ్గిందని చెప్పారు. ఈవిద్యా సంవత్సరం నూరుశాతం ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. తరగతి గదులు, వంటశాలను పరిశీలిం చారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం వండి పెట్టాలని ఆదేశించారు. 140మంది విద్యార్థులు ఉంటే ఆర్వో ప్లాంట్ ఎందుకు ఏర్పాటు చేయలేదని హెచ్ఎంను ప్రశ్నించారు. నాడు - నేడు పాఠశాల అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్‌డిఓ జి రవీందర్, తహశీల్దార్ కేశవ నారాయణరావు, ఎంపీడీవో రాంబాబు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణకాంత్ ఉన్నారు.

రక్తదాన శిభిరం ప్రారంభిస్తున్న ఆమంచి స్వాములు

చిరంజీవి జన్మదిన వేడుకలు

వేటపాలెం : మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు మంగళవారం మండలంలోని కొత్తపేటలో నిర్వహించారు. ఈసందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శిభిరాన్ని జనసేన నాయకులు జనసేన నాయకులు ఆమంచి స్వాములు, మామిడాల శ్రీనివాసరావు, జనసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు చిరంజీవి చేతుల మీదగా జన్మదిన కేక్ కటింగ్ చేసి రక్తదాన శిబిరం ప్రారంభించారు. 45మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్, ఏరియా హాస్పిటల్ సూపరింటిండెంట్ డాక్టర్ పి సుభాషిని, వేటపాలెం మండలం అధ్యక్షుడు మార్కండేయులు, సోమిశెట్టి ప్రేమ్ కిరణ్, బత్తిన బాలాజీ, మామిడాల సాయి, అనుమకొండ కిషోర్, తోట రాజశేఖర్, కార్తీక్, సంజయ్, జిల్లా కార్యదర్శి శివరాం ప్రసాద్, రామాం జనేయులు, సాయినాథ్, శ్రీను, చుండూరి మల్లికార్జున్ పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని సూరవరపుపల్లిలో సినీ నటుడు చిరంజీవి పుట్టినరోజు వేడుకలు చిరంజీవి ఫాన్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఫాన్స్ అధ్యక్షుడు వీరాంజనేయులు మాట్లాడుతూ నటుడుగా విజయం సాధించడంతో పాటు బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ ఏర్పాటు చేసి సామాజిక సేవ చేశారని అన్నారు. కార్యక్రమంలో శ్రీను, వెంకటరావు, సుబ్బారావు, వెంకట్, చంద్, శివ పాల్గొన్నారు.

సతీష్‌కు 'ఇండియన్ ప్రైడ్' అవార్డు

అవార్డుతో సతీష్

వేటపాలెం : ఇండియా ప్రైడ్ అవార్డ్స్ ప్రతియేటా జాతీయ స్థాయిలో ఔత్సాహిక యువ వ్యవస్థాపకులను ప్రోత్సహిస్తూ వివిధ రంగాల్లో విశేష కృషిచేసే యువ ఎంట్రప్రెన్యూర్స్ కు ప్రధానం చేసే 'ఎంట్రప్రెన్యూర్ అఫ్ ది ఇయర్ 2023' అవర్డుకు వేటపాలెంవాసి చందు వెంకటసతీష్ ఎంపికయ్యారు. 'పొలిటికల్ ఇంజనీర్' సంస్థ జాతీయ స్థాయిలో డిజిటల్ ప్రపంచంలో ఉన్నతంగా పరిచయం చేస్తూ వ్యూహ ప్రతివ్యూహాలు అందిస్తూ విశేష ఆదరణ పొందింది. మండలంలోని రామన్నపేటకు చెందిన మధ్య తరగతి కుటుంబానికి చెందిన చందు వెంకట సతీష్ నేత కార్మికులు సుబ్బులు, రమణయ్య దంపతుల పెద్ద కుమారుడు. బెంగళూరులో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలో ఉత్సాహిక యువ వ్యాపారవేత్తల మధ్య నటి శ్రేయ శరన్ చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా చందు సతీష్ మాట్లాడుతూ 'డిజిటల్ స్పేసేస్ లో తన 7 ఏళ్ళ శ్రమే తనను ఇలా ఉన్నత స్థితిలో నిలిపిందని అన్నారు.

వర్క్‌షాపు ముగింపులో ప్రిన్సిపాల్

ముగిసిన వర్క్ షాపు

వేటపాలెం : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి కళాశాలలో అప్లికేషన్స్ ఆఫ్ ఎబిపై రెండు రోజుల వర్క్ షాపు విజయ వంతముగా ముగిసిననట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాం డెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇస్టలిజెన్స్, ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్ విభాగాలు సంయుక్తంగా ఈనెల21, 22తేదీల్లో రెండు రోజుల పాటు బిటెక్ 4వ సంవత్సరం విద్యార్థులకు వర్క్ షాపు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఎం వేణు గోపాలరావు తెలిపారు. ఈ వర్క్ షాపును డి సాయి సతీష్, సిఇజి ఇండియన్ సర్వవర్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యములో నిర్వహించినట్లు ఎఐయంల్ విభాగాధిపతి హరికిషన్ తెలిపారు. కార్యక్రమంలో ఐటి విభాగాధిపతి ఇంద్రనిల్ పాల్గొన్నారు.

సిపిఎం నేత సాయిబాబుకు ఘన నివాళి

ప్రజాశక్తి - రేపల్లె

సీపీఎం నాయకులు కామ్రేడ్ దివి సాయిబాబు 17వర్ధంతిసభ రేపల్లె సీపీఎం కార్యాలయంలోని కొరటాల మీట్టింగ్ హాల్‌లో మంగళవారం నిర్వహించారు. తొలుత సీపీఎం సీనియర్ నాయకులు బిఎల్‌కె ప్రసాద్ కామ్రేడ్ సాయిబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభలో సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ కామ్రేడ్ దివి సాయిబాబు రేపల్లె సీపీఎం కార్యదర్శిగా, సీఐటీయూ నాయకునిగా, పాత రేపల్లే తాలూకా ప్రాతంలో కార్మిక, రైతాంగ, వ్యవసాయ కార్మిక, చేనేత కార్మిక ఉద్యమాల్లో తుదిశ్వాస విడిచేవరకు పనిచేశారని అన్నారు. ప్రజా సమస్యలపై జరిగిన అనేక పోరాటాలలో అరెస్టు అయ్యారని గుర్తు చేశారు. ఆనారోగ్యంతో ఉన్నపటికీ ప్రజల్లో ఉండి చివరి వరకు ఎర్రజండాని విడవని ఆదర్శప్రాయడని అన్నారు. సాయిబాబు చిన్న వయసులో ఆకాలంగా చనిపోవటం రేపల్లె ప్రాంత సీపీఎం ఉద్యమాన్నికి తీరని లోటని అన్నారు. రాష్ట్రంలో ఆగస్టు30 నుండి సెప్టెంబర్ 5వరకు అధిక ధరలను నిరసిస్తూ సిపిఎం నిర్వహించే పోరాటాన్ని రేపల్లె ప్రాంతంలో విజయవంతం చేయడమే సాయిబాబుకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. విద్యుత్తు, గ్యాస్, పెట్రోలు, డీజిల్, నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ తమది సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకోవడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు వై కిషోర్, కె అశ్విరదాం, కెవి లక్ష్మణరావు, కె రమేష్, కె గోపీ, ఎం సూర్యప్రకాష్ బాబు పాల్గొన్నారు.

కామ్రేడ్ సాయిబాబుకు నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి - వేటపాలెం, చిన్నగంజాం

చిన్నగంజాం రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 828, 829సొన పోరంబోకు భూముల్లో అక్రమ ఇసుక తవ్వకాలను నిలిపేయాలని కోరుతూ స్థానిక తాసిల్దార్, పోలీస్ స్టేషన్లలో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ ఎటువంటి హక్కు లేకుండా అక్రమంగా ఆన్లైన్‌లో నమోదు చేయించుకొని ఆ భూముల్లో భారీగా ఇసుకను తరలింస్తున్నారని అన్నారు. ఆన్‌లైన్‌ను రద్దు చేసి ఇసుక అక్రమ మైనింగ్ను నిలుపుదల చేసి, మైనింగ్ అధికారులు జోక్యం చేసుకుని అక్రమార్కులనుండి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఆ భూమిని నిరుపేదలైన ఎస్సి, ఎస్టీ, బిసి మైనారిటీలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. సర్వే నెం. 828లో బొనిగల అరుణ కుమారి భర్త సురేష్ పేరున యం. 1-50 సెంట్లు, సర్వే నెం. 829లో య.100 సెంట్లు కలిసి మొత్తం య.2-50సెంట్లు, సర్వే నెం. 828లో మేడికొండ స్వరూపారాణి పేరున య.1.87సెంట్లు, సర్వే నెం. 829లో య.2.00సెంట్లు కలిపి య.3.87సెంట్లు, మేడికొండ యోహాను తండ్రి పెదసుబ్బారావుకు య.2-50 సెంట్లు, 829లో అతని భార్య అయిన మేడికొండ యశోద భర్త యోహానుకు య.2-50 సెంట్లు వెరసి య.5-00 సెంట్లు, సర్వే నెం. 828లో మార్పు సునీత పేరున య.2-50సెంట్లు, మేదూరి కోటమ్మ భర్త జాకబ్ పేరున య.5-05 సెంట్లు, సర్వే నెం.829లో పాలపర్తి శాంతమ్మ భర్త రాఘవయ్య పేరున య.5.24సెంట్లు మొత్తం య. 24-00లు భూమిని ఏ హక్కు లేకుండా అక్రమముగా ఆన్లైన్ చేయించుకొని ఇసుకను దొంగ రవాణా చేస్తూ లక్షల్లో ప్రభుత్వ ఆధాయానికి గండి కొడుతున్నారని ఆరోపించారు.

ఎస్ఐకి ఫిర్యాదు చేస్తున్న నాయకులు

భవిష్యత్తు గ్యారెంటీలో ఎంఎల్ఎ సత్యప్రసాద్

'భవిష్యత్తుకు గ్యారెంటీ'

రేపల్లె : సంక్షేమ పథకాల పేరుతో వైసీపీ ప్రజలను దోచుకుంటోందని ఎంఎల్ఎ అనగాని సత్య ప్రసాద్ విమర్శించారు. మండలంలోని మోర్లవారిపాలెంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. పథకాల అమలుపై టీడీపి విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందజేస్తామని చెప్పారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టిందని ఆరోపించారు. టిడిపి అధికారంలో ఉన్న ఐదేళ్లలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెద్దులుగా భావించి చంద్రబాబు ఉరకలెత్తించారని గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రం అంధకారంలో ఉందన్నారు. టిడిపి అధికారానికి వచ్చాక నియోజకవర్గ సమస్యలన్నీ పరిష్కరిస్తానని అన్నారు.

ఆమంచితో డాక్టర్ అమృతపాణి మాటామంతీ

ప్రజాశక్తి - చీరాల

వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అమృతపాణి రాజ్యసభ సభ్యులు, ప్రకాశం, బాపట్ల, నెల్లూరు జిల్లాల రీజనల్ కోఆర్డి(నేటర్ వి విజయసాయిరెడ్డిని తాడేపల్లిలో కలిచేసేందుకు మంగళవారం వెళ్లారు. ఈ సందర్భంగా చీరాల నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై కొద్దిసేపు ఆయనతో చర్చించారు. నియోజకవర్గంలో వైసిపి బలోపేతానికి చేపట్టవలసిన చర్యల గురించి చర్చించి బయటికి వస్తున్నారు. అదే సమయంలో వైసిపి పర్చూరు ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఎదురెదుర య్యారు. దీంతో మర్యాదపూర్వకంగా ఇద్దరూ చేతులు కలిపి కొద్దిసేపు ఏకాంతంగా మాట్లాడుకున్నారు. నిన్నటి వరకు ప్రత్యర్థులుగా కనిపించిన వీరిద్దరూ ఇలా కలవడం చర్చనీయాంశమైంది.

డాక్టర్ అమృతపాణి, ఆమంచి కరచాలనం

హడావుడిగా మర్తమ్మత్తులు చేయిస్తున్న అధికారులు

సార్ వస్తేనే గుంతలు గుర్తొస్తాయా.?

చీరాల : జిల్లా స్థాయి అధికార యంత్రాంగంతో సమీక్షకు హాజరయ్యేందుకు జిల్లా ఇన్చార్జి మంత్రి కొట్టు సత్యనారాయణ హాజరవుతున్న నేపథ్యంలో చీరాల పట్టణంలో గుంటలను అధికారులు హడావిడిగా మరమ్మతులు చేశారు. వాస్తవానికి కొన్ని నెలలుగా రోడ్డుపై గుంతల ఉన్నప్పటికి ఎవ్వరూ పట్టించుకోలేదు. నిన్నటివరకు గుంటలతో వాహనదారుల ప్రమాదాల గురయ్యారు. అయితే అధికారులు చేస్తున్న హడావిడిని చూసి ప్రజలను ఆశ్చర్యానికి గురి చేసింది.

నేటి నుంచి కలెక్టర్ సెలవు

ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా జేసీ శ్రీనివాసులుకు బాధ్యతలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

కలెక్టర్ దినేష్‌కుమార్ బుధవారం నుంచి పది రోజుల పాటు సెలవు పెట్టారు. వ్యక్తిగత అవసరాల రీత్యా ఆయన సెలవుపై సొంత రాష్ట్రం తమిళనాడుకు వెళుతున్నారు. దీంతో ఆయన పది రోజుల పాటు పాలనా వ్యవహారాలకు అందుబాటులో ఉండరు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా జేసీ శ్రీనివాసులుకు బాధ్యతలు అప్పగించారు.

ఇళ్ల నిర్మాణ పనులపై మరింత శ్రద్ధ

- 30న సామూహిక గృహ ప్రవేశాలు
- అధికారులకు హౌసింగ్ జెఎండి

ఎం.శివప్రసాద్ ఆదేశం

మాట్లాడుతున్న జెఎండి శివప్రసాద్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పెండింగ్‌లోని ఇళ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా మరింత శ్రద్ధ పెట్టాలని రాష్ట్ర గహ నిర్మాణ సంస్థ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ (జెఎమ్‌డి) ఎం. శివ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. 'నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు" పథకంలో భాగంగా జిల్లాలోని నిర్మాణ పురోగతిపై మంగళవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. సమావేశానికి సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జెఎమ్‌డి శివ ప్రసాద్ మాట్లాడుతూ పేదలందరికీ సొంత ఇల్లు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ దిశగా కేటాయించిన ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి ఈ నెల 30న రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఐదు లక్షల గహ ప్రవేశాలు జరిపించడానికి సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాకు 18,633 ఇళ్లను లక్ష్యంగా నిర్దేశించామని, వీటిలో ఇప్పటికే 18,200 ఇళు పూర్తి అయ్యాయని, మిగతా వాటిని నెలాఖరులోపు పూర్తి చేసి గహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. డిసెంబర్ నెలాఖరుకు రాష్ట్ర వ్యాప్తంగా పది లక్షల ఇళ్ల సిద్ధం చేయాలన్నది లక్ష్యమని, ఇందులో భాగంగా ముందుగా నెలాఖరుకు ఐదు లక్షల ఇళ్లు సిద్ధం చేయడంపై దష్టి పెట్టినట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాలోనూ ఈ గడువులోపు కేటాయించిన లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా ఎంపిడిఒలు, హౌసింగ్ ఏఈఈలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు మరింత శ్రద్ధ పెట్టాలని ఆయన ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పేరయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మర్దన్ అలీ, హౌసింగ్ ఈఈలు, డిఈలు, ఏఈలతో ,పాటు ఎంపిడిఒలు, ఆర్.డబ్ల్యు.ఎస్., విద్యుత్ శాఖ అధికారులు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షరం.. అక్షరం అభ్యుదయంతో... అనునిత్యం ప్రజల పక్షమై..
ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధిగా..
ప్రజల గొంతుకకు ప్రత్యామ్నాయ వాణిగా...
అక్షర సమరం సాగిస్తున్న ప్రజాశక్తి కి
సిబ్బందికి, విలేకరులకు 43 వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు ...
ప్రజాశక్తి అభిమాని
సి.యస్.పురం, ప్రకాశం జిల్లా

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నినాదంతో
వాస్తవాలను ఎప్పటికప్పుడు
ప్రజల ముందు ఉంచి
ప్రజలను చైతన్య పరుస్తున్న
ప్రజాశక్తి దినపత్రిక విలేఖరులకు,
సిబ్బందికి 43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

వై. రమేష్, AE,RWS
సి.యస్.పురం మండలం
ప్రకాశం జిల్లా

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షరం.. అక్షరం అభ్యుదయం తో... అనునిత్యం ప్రజల పక్షమై.. ప్రభుత్వాలకు, ప్రజలకు
మధ్య వారధిగా..ప్రజలగొంతుకకు ప్రత్యామ్నాయ వాణిగా... అక్షర సమరం సాగిస్తున్న
ప్రజాశక్తి, విలేకరులకు, సిబ్బందికి ఆదరిస్తున్న పాఠకలోకానికి ప్రజాశక్తి వార్షికోత్సవం సందర్భంగా
శుభాకాంక్షలు తెలుపుతూ...
ప్రజాశక్తి అభిమాని
సి.యస్.పురం, ప్రకాశం జిల్లా

ప్రజాశక్తి 43వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో వాస్తవాలను ఎప్పటికప్పుడు
ప్రజల ముందుంచి.. ప్రజలను చైతన్య పరుస్తున్న
ప్రజాశక్తి దినపత్రిక విలేకరులకు, సిబ్బందికి 43 వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని
సి.యస్.పురం, ప్రకాశం జిల్లా

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయ వాదుల అభిసారిక .. ప్రగతి కాముకుల చైతన్య గీతిక
కార్మికుల, కర్షకుల ఉద్యమ దీపిక ప్రజాశక్తి దినపత్రిక
43వ వార్షికోత్సవ సందర్భంగా శుభాకాంక్షలతో
ప్రజాశక్తి అభిమాని
సి.యస్.పురం, ప్రకాశం జిల్లా

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సమసమాజ స్థాపన కోసం ... నవసమాజ నిర్మాణం కోసం...
సమకాలీన సమస్యల పరిష్కారం కోసం.. అక్షర యజ్ఞం సాగిస్తున్న
" ప్రజాశక్తి " దినపత్రిక.. 43 వ వార్షికోత్సవం సందర్భంగా...
జర్నలిస్టు మిత్రులకు, పాఠకులకు శ్రేయోభిలాషులకు...
శుభాకాంక్షలు ...
ప్రజాశక్తి అభిమాని
సి.యస్.పురం, ప్రకాశం జిల్లా